

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 227 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 14, జూలై 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ప్రతిపక్షంలోనూ.. పగలు వీడరా

మీడియా సంస్థలపై మూకుమ్మడి దాడులు ఏంది

ప్రశ్నించే మల్లన్నే అగ్గువగా దొరికాడా..

టిఆర్ఎస్, జాగృతి నేతలు మల్లన్న సోషల్ మీడియాపై చేస్తున్న బూత్ కామెంట్స్ గమనిస్తున్నారా

రాజ్యాంగ హక్కులను కాలరాస్తుంటే చర్యలు ఉండవా

23 సంవత్సరాలుగా జర్నలిజంలో కొనసాగుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మాట్లాడితే దాడులు చేస్తామంటే టీ న్యూస్ మీడియా చేస్తున్నది ఏమిటి

టిఆర్ఎస్ను టిఆర్ఎస్ గా మార్చే క్రమంలో 243 కోట్ల యాడ్స్ టీ న్యూస్‌కు కేటాయించారు ?

సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంలోని మహిళలను తిట్టినప్పుడు ఏమైంది మీ తెలివి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విచక్షణ రహితంగా మాట్లాడుతున్నారు అది తప్పు కాదా

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థతో సమాజాన్ని బూతుగా చిత్రీకరిస్తున్నది ఎవరు

డాక్టర్ బరిగెల శివ





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

మీడియా సంస్థలపై దాడులు చేయడం ముమ్మాటికి నేరమని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా ఖండించారు. మాట్లాడితే మనోభావాలు దెబ్బతిన్నాయని కార్యకర్తలను దాడులు చేయమని ఉసిగొల్పడం భరించరాని నేరంగా పరిగణించాల్సి ఉందన్నారు. మీడియా సంస్థలపై రాష్ట్రంలో పెరిగిపోతున్న దాడులను ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణించి నియంత్రించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. పగలు ప్రతికారాలను పెంచుతున్న రాజకీయ నాయకులు స్వార్థపూరిత రాజకీయాలను బలోపేతం చేసుకోవడం కోసం విమర్శలు చేస్తున్న మీడియా ప్రతినిధులపై, మీడియా సంస్థలపై దాడి చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. జర్నలిజం అనేది అనునిత్యం సమాజాన్ని మేల్కొల్పే జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తుంది గాని స్వార్థపూరితంగా వ్యవహరించదన్నారు. 23 సంవత్సరాల కాలం పాటు జర్నలిజంలో సుదీర్ఘమైన పోరాటాలు చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో క్యూ న్యూస్ ఆఫీసులపై పదుల సంఖ్యలో దాడులు 100కు పైగా కేసులు వేల సంఖ్యలో బెదిరింపులు వందల సంఖ్యలో మానసిక దాడులను ఎదుర్కొని ప్రభుత్వానికి దీటుగా నిలబడ్డాడే తప్ప ఎక్కడ తలొగ్గలేదన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ వ్యవస్థను కొనసాగించి జాతికి రక్షణ కల్పించడంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోషించిన క్రియాశీలక పాత్రను నేడు బీసీ వర్గాల రిజర్వేషన్ కోసం మలిదశ ఉద్యమాన్ని మొదలుపెట్టిన తీన్మార్ మల్లన్న అన్ని పార్టీల మద్దతును కూడగట్టుకోవడం కోసం తన్నుతాను తగ్గించుకొని ఉద్యమాలను కొనసాగిస్తున్నారు. స్థానిక సంస్థ

- మిగతా 2లో..

## సామర్థ్యానికి సాటిలేని ఆచార్యులు పిఎస్ఆర్

విద్యా ప్రమాణాలకు విలువ నిచ్చే వ్యక్తిత్వం

అవినీతి అక్రమాలను రూపుమాపే స్వభావం

మానసిక ఒత్తిళ్లను మనసులో ఉంచుకొని మేటి సమాజం కోసం పాటుపడే తత్వం

ఆచార్య పిఎస్ఆర్ ఆలోచనలను అందుకోవడంలో ఆచార్యులకే సాధ్యపడట్లేదు

వ్యక్తిగత ప్రతిభకు ఆదర్శప్రాయుడు ఆచార్య పిఎస్ఆర్

అవార్డు గ్రహీత ఆచార్య పిఎస్ఆర్‌ను అభినందించిన వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం

ఆచార్య శ్రీనివాసరావు పెదమళ్ళను మనస్ఫూర్తిగా అభినందించిన జై భీమ్ ఛైర్మెన్ డాక్టర్ బరిగెల శివ

4



## ముగిసిన కోట శ్రీనివాసరావు అంత్యక్రియలు



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు పార్థీవ దేహానికి ఫిల్మ్‌నగర్‌లోని నివాసంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, సినీ రాజకీయ ప్రముఖులు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఫిల్మ్‌నగర్‌లోని నివాసం నుంచి జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానం వరకు కోట శ్రీనివాస రావు అంతిమయాత్ర కొనసాగింది. అనంతరం మహాప్రస్థానంలో కుటుంబసభ్యులు, ప్రముఖుల సమక్షంలో కోట శ్రీనివాస రావు అంత్యక్రియలు ముగిశాయి. కోట శ్రీనివాస రావుకు ఆయన మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు పూర్తి చేశాడు. అంతకుముందు తమ అభిమాన నటుడు కోట శ్రీనివాస రావును కడసారి చూపు చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి

అరెస్ట్ చేయాలి: కవిత డిమాండ్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కవిత సంబరాలు

కవితకేంటి సంబంధం అంటూ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు

డీజీపీకి, శాసనమండలి చైర్మన్‌కు కవిత ఫిర్యాదు

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రతిపక్షంలోనూ పగలు వీడరా..

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ సీట్లను కేటాయించే విధంగా సొంత పార్టీ ఐనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సోదర సమానుల్లాంటి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడానికి కూడా వెనకాడడం లేదన్నారు.ఉద్యమ ప్రస్థానంలో ఎంచుకున్న అంశాల పట్ల నిరంతరంగా పోరాడి వాటి ఫలితాలను సాధించుకోవడంలో నేటి రాజకీయాల్లో నేటి జర్నలిజంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దూకుడుగా వ్యవహరిస్తుండటమే ప్రతిపక్షాలకు ఇతర రాజకీయ నాయకులకు సొంత కాంగ్రెస్ పార్టీ నాయకులకు సైతం నచ్చడం లేదన్నారు.ఒకరికి నచ్చడం కోసమో ఒకరి మన్ననలను పొందుకోవడం కోసమో రాజకీయాల్లో గాని జర్నలిజంలో గాని ఉండాల్సిన పనిలేదన్నారు.మనస్సాక్షిని మించిన ఆత్మ పరీక్ష ఈ భూ ప్రపంచంలో ఏదీ లేదన్నారు.వెనుకబడిన వర్గాల కోసం పోరాటం చేయడంలో మీడియా పాత్ర వెలకట్టలేనిది అన్నారు.11 సంవత్సరాలుగా జర్నలిస్టులకు వరాలు కురిపిస్తున్న ప్రభుత్వాలు తీవ్రంగా మోసగిస్తూ వాళ్ల వాళ్ల సేవలను పతాక స్థాయిలో వాడుకుంటున్న మాట వాస్తవం కాదని నిలదీశారు.దాడులు చేయడమే సంస్కృతిగా మార్చుకుంటే చట్టాలు న్యాయస్థానాలు ఉండేందుకన్నారు.గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ కవిత సోదరుడు కేటీఆర్ ను ప్రతిపక్షంలో ఉన్న నేతలు విమర్శించిన పలు సందర్భాల్లో న్యాయస్థానాలను ఆశ్రయించి పరువు నష్టం దావా కేసులు వేసిన విషయాన్ని ప్రస్తుత ఎమ్మెల్సీ కవిత ఎందుకు మరిచిపోయిందన్నారు.రాజకీయాల్లో ఎక్కడలేని బూతులను ప్రస్తావిస్తూ ప్రభుత్వ ప్రతిపక్ష నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుండడం పూర్తిగా మానాలన్నారు.మాజీ సీఎం కెసిఆర్ బిఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ మంత్రి హరీష్ రావు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హోదాలో ఎంత హుందాగా వ్యవహరిస్తున్నారో ఆ పార్టీ నేతలు ఎందుకు తెలుసుకోవడం లేదన్నారు.గమ్మత్తైన విషయం ఏమిటంటే ఆదివారం తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేసిన జాగృతి నేతలందరూ బీసీ వర్గానికి బహుజన వర్గాలకు చెందిన ఉద్యమ నేతలుగా ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారన్నారు.గతంలో మల్లన్న ఆఫీస్ పై దాడి చేసి మల్లన్న పైనే 307 సెక్షన్ లాంటి అటెంప్ట్ మర్డర్ కేసులు పెట్టి జైల్లో పెట్టినప్పుడు జాగృతి నేతలు ఎటుపోయారన్నారు. బీఆర్ఎస్ పార్టీ సరిగ్గా బలోపేతం అవుతున్న సమయంలోనే ఇలాంటి దాడులను ప్రేరేపిస్తే ప్రజలకు ఏం సాంకేతం ఇస్తారంటూ సూటిగా ప్రశ్నించారు.కలో.....గంజో.... తాగి జర్నలిజాన్ని ప్రజాస్వామ్య రక్షణను ఊపిరిగా భావిస్తూ జీవిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేస్తే కఠినంగా శిక్షించాలన్నారు.గతంలో మీడియా సంస్థలపై విచ్చలవిడిగా దాడులు చేసి కొన్ని మీడియా సంస్థలను ప్రత్యక్షంగాను పరోక్షంగాను మొత్తం మీద బలవంతపు కొనుగోలు చేసిన బీఆర్ఎస్ పార్టీ టీ న్యూస్ నమస్తే తెలంగాణ పత్రిక రూపంలో ఇతర వ్యక్తులపై దాడులు చేస్తున్నది నిజం కాదా అని నిలదీశారు.సొంత మీడియా సంస్థలతో రాజకీయ ముసుగులో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నప్పుడు ప్రజల మనోభావాలను దెబ్బతీసి లెక్కలేనంత ఆస్తులు సంపాదించుకున్నప్పుడు రాజకీయ నాయకుల మనోభావాలు దెబ్బ తినలేదా అంటూ ప్రశ్నించారు.చదువుకున్న విద్యార్థి మేధావులు సైతం చట్టాలను న్యాయస్థానాలను అధిగమించి దాడులు చేస్తుండడం మీడియా హక్కులను కాలరాయడమేరన్నారు.తెలంగాణ ప్రజలు కేసీఆర్ లాంటి నేతకు అండగా నిలుస్తుంటే కిందిస్థాయి నేతలు తెలంగాణ ప్రజలను మానసిక స్థితిగతులతో చెలగాటలాడుతున్నారన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో మీడియా సంస్థ ఫోర్త్ ఎస్టేట్ స్థానాన్ని కొనసాగిస్తున్న సంగతిని మేధావులే మరిచిపోతే సామాన్యుల గల ప్రజలకు ఎలా అర్థమవుతుందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కేసులు వేసిన ఒక్కొక్కరిని హత్యలు చేసుకుంటూ పోతున్నారు దానిపై మాట్లాడడానికి ఎవరికీ నోరు రావడం లేదన్నారు.విచారణకు సహకరిస్తాం అనుకుంటూనే ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారో తెలంగాణ ప్రజలు పసిగట్టాలన్నారు.నియంతృత్వ పోకడలను ఇకనైనా మారకపోతే ప్రజలు తీవ్రంగా తిరస్కరించే ఆస్కారం ఉందన్నారు.ఏ పార్టీ రాజకీయ నాయకులైన విమర్శలు ఎదుర్కొంటేనే విలువలతో కూడిన రాజకీయాలు చేయగలరన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ టీ న్యూస్ నమస్తే తెలంగాణ లాంటి పత్రిక కార్యాలయాలపై దాడి చేసే సామర్థ్యం ఉన్నప్పటికిని రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటున్నారన్న సంగతిని రాజకీయ ముసుగులో సామాన్యులను దాడులకు ఉసిగొల్పుతున్న నేతలు పసిగట్టాలన్నారు.మీడియా సంస్థలని గ్రూపులుగా విడగొట్టి రాజకీయాలు చేస్తున్నది రాజకీయ నాయకులు కాదా అంటూ ఘాటుగా స్పందించారు.సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంలోని మహిళలను ఊహించని పదకోశంతో దూషించినప్పుడు నాయకుల ఆత్మగౌరవం ఎటు పోయిందన్నారు.మాట్లాడితే దాడులు చేయిస్తామంటే తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న నేతలను ఏం చేయాలన్నారు.ఉద్యమాల ముసుగులో మీడియా సంస్థలపై దాడులు చేస్తే ప్రతిదాడులు తట్టుకోగల శక్తి మీకు ఉందా అని తీవ్రంగా విమర్శించారు.బీసీల ఐక్యత కోసం మలిదశ ఉద్యమాన్ని లేవనెత్తి పోరాటం చేస్తున్న బీసీ బిడ్డ తీన్మార్ మల్లన్నపై కటోరమైన కుట్రలు పన్నుతున్నది ముమ్మాటికి బీఆర్ఎస్ పార్టీనేనని ఘంటాపరంగా చెప్పారు.బీసీ రిజర్వేషన్ల కోసం బీసీల హక్కుల కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు తగ్గకుండా న్యాయం జరిగే విధంగా సొంత పార్టీ నేతలతో కంటొకుంటూ పోరాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాపాడుకోవాల్సిన బాధ్యత బహుజన వర్గాలతో పాటు బీసీ బిడ్డలతో పాటు తెలంగాణ సమాజంపై ఉందన్నారు.వర్తమాన రాజకీయాల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లాంటి కరుడుగట్టిన ఉద్యమ భావాలు కలిగిన జర్నలిస్టు,రాజకీయ నాయకులు ఎంతో అవసరం ఉందన్నారు.ఆస్తుల కోసమో అంతస్తుల కోసమో వ్యక్తిగత పర్పస్ కోసమో రాజకీయాలు చేయాల్సిన అవసరం మీడియా సంస్థలకు లేదన్నారు.తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాల ముసుగులో కొనసాగుతున్న మీడియా సంస్థలే ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయన్నారు.మొన్నటికి మొన్న జర్నలిస్టు చిలుక ప్రవీణ్ పై దాడి నేడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి ఇలా చెప్పుకుంటూ పోతే సాధారణమైన మీడియా సంస్థలపై దాడులు చేయిస్తున్నది కారణం కేవలం వాళ్లు నిజాయితీగా వ్యవహరిస్తూ రాజకీయ నాయకులు ఆగడాలను, అరాచకాలను,అక్రమాలను ,అవినీతిని, మోసాలను,దుర్మార్గాలను, ప్రశ్నిస్తున్నందునే అన్నారు.ఒకవైపు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం జర్నలిస్టులకు మీడియా సంస్థలకు అత్యంత భద్రతను కల్పించే చట్టాలను రూపకల్పన చేస్తుంటే దానికి విరుద్ధంగా కొన్ని దుష్టశక్తులు,అసాంఘిక శక్తులు, రాజకీయ శక్తులు,రౌడీ మూకలు, రాజకీయ ముసుగులో రాక్షసత్వాన్ని తలపిస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.జర్నలిజం పుట్టింది ప్రజాస్వామ్య రక్షణలో భాగంగా ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ రాజకీయ నాయకులను ప్రశ్నించడానికని ప్రస్తావిస్తూ..... వర్తమాన రాజకీయంలో జర్నలిస్టుల తరఫున ఒకే ఒక్క నేత తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా కొనసాగుతున్నందున ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజాస్వామ్య రక్షణ దృష్ట్యా జర్నలిస్టుల హక్కులు కాపాడబడే విధంగా తీన్మార్ మల్లన్నకు అండగా నిలుస్తూ రాజకీయ విద్రోహశక్తులను ఎదుర్కోవడానికి రాజకీయ పార్టీలతో సంబంధం లేని మీడియా సంస్థలన్నీ ఐక్యవేదికగా నిలిచి హక్కుల రక్షణలో భాగంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కొన్ని మీడియా సంస్థలకు కాసులను పంచి కమ్మని ప్రచారాలు చేయించుకుంటున్నారనే సంస్కృతిని పూర్తిగా వీడనాడాలని సూచించారు.గతంలో నా ఆఫీస్ పై(జై భీమ్ సంస్థ) పలుమార్లు దాడులు చేయించి ఎన్నోసార్లు వేధించారని గుర్తుకు చేశారు.పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య విషయంలో జై భీమ్ సంస్థ యజమానిగా నేను చేస్తున్న పోరాటానికి కనీస మద్దతు లభించకపోగా విపరీతమైన దాడులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నిరంతరంగా భరిస్తూ ఉండడాన్ని ఎవరితో పంచుకోవాలో ఎవరితో తెలుపుకోవాలో నా స్థాయి లాంటి వ్యక్తులకే అర్థం కావడం లేదన్నారు.ఏ రాజకీయ నాయకులైన ఏ వ్యాపారవేత్తలైన ఏ పారిశ్రామికవేత్తలైన ఏలాంటి అధికారులైనా వాళ్ల వాళ్ల వ్యక్తిగత నిజాయితీ, సామర్థ్యాలపై విశ్వాసం, నమ్మకం లేనందునే సామాన్యులను చిత్రవధకు గురిచేస్తూ దాడులు చేయించి పబ్బం గడుపుకుంటారన్నారు.

# అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం .. 8 మంది మృతి



**మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ రెడ్డిపల్లి చెరువు కట్టపై బోల్తా**

**రాజంపేట నుంచి రైల్వేకోడూరుకు మార్కెట్‌కు వెళు_ండగా బోల్తా పడిన వైనం**

**ప్రమాదం జరిగిన సమయంలో లారీలో 18 మంది కూలీలు**

**లారీలో చిక్కుకున్న 9 మందిని రక్షించిన పోలీసులు**

**క్షతగాత్రులు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

అన్నమయ్య జిల్లా, జై భీమ్ న్యూస్

అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా, మరో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్టపై అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన సమయంలో లారీలో 18 మంది కూలీలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీలో చిక్కుకున్న 9 మందిని రక్షించి వారిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులంతా రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి జనార్ధనరెడ్డి స్పందించారు. జిల్లా అధికారులకు ఫోన్ చేసి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతులంతా కూలీలు కావడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి

**అరెస్ట్ చేయాలి: కవిత డిమాండ్**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కవిత సంబరాలు**

**కవితకేంటి సంబంధం అంటూ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు**

**డీజీపీకి, శాసనమండలి ఛైర్మన్‌కు కవిత ఫిర్యాదు**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ డీజీపీకి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఆమె వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని, అతడిని అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ఎమ్మెల్సీ కవిత హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. దీనిపై తీన్మార్ మల్లన్న స్పందిస్తూ, బీసీ రిజర్వేషన్లకు, కవితకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆమెపై కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. బీసీలతో ఆమెకు కంచం పొత్తు ఉందా, మంచం పొత్తు ఉందా అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం చెలరేగింది. మల్లన్న వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఆయన కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసమైంది. తనపై, జాగృతి కార్యకర్తలపై కాల్పులకు పురిగొల్పేలా మల్లన్న మాట్లాడారని కవిత తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజకీయాల్లోకి వచ్చే మహిళలను కించపరిచేలా మాట్లాడటం సరికాదని, బీసీల పక్షాన పోరాడుతున్నందుకే తనపై ఉద్దేశపూర్వకంగా దాడి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. మరోవైపు, తన కార్యాలయంపై దాడి జరిగిన ఘటనపై తీన్మార్ మల్లన్న కూడా స్పందించారు. కవిత అనుచరులు తనపై హత్యాయత్నం చేశారని, తన గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరపడంతో ప్రాణాలతో బయటపడ్డానని ఆయన ఆరోపించారు. ఈ పరిణామాలతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

# బాసర ఐఐఐటిని అభివృద్ధి చేస్తాం

**మంత్రి కొండా సురేఖ**





హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ)ని మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం ఆమె బాసర పర్యటన సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధిపై ఆర్జీయూకేటీలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. బాసర ఐఐఐటీలో విద్యార్థులకు ఉత్తమ వసతులు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా విధానాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఈ యూనివర్సిటీ ప్రతిష్ఠను పెంచుతున్నారని తెలిపారు. యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ బోధన, బోధనేతర అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ.3.20 లక్షల వ్యయంతో 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' ప్రారంభం కానుందని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నాగేశ్, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్జీయూకేటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్‌డీ మురళీ దర్శన్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కోట మృతిపై ప్రధాని మోదీ స్పందన

న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్

టాలీవుడ్ సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కోట మరణం పట్ల ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారు. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ముందంజలో ఉన్నారు మరియు పేదలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి, అసంఖ్యాక అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి" అంటూ మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## కృత్రిమ మేధతో భవితకు ధీమా

కృత్రిమ మేధ (ఎఐ) అనేది యంత్రాలు మానవులవలే ఆలోచించి, మానవ సామర్థ్యాలను అనుకరించే పనులను చేయగల సాంకేతికత. ఈ సాంకేతికత భారీ డేటాను సేకరించి, గణిత నమూనాలు లేదా అల్గారిథమ్‌ల ద్వారా నమూనాలను గుర్తించి, ఊహలు చేసేందుకు శిక్షణ పొందుతుంది. శిక్షణ తర్వాత, ఈ అల్గారిథమ్‌లు వివిధ అనువర్తనాల్లో ఉపయోగించబడతాయి. కొత్త డేటా నుండి నేర్చుకుంటూ, చిత్రాన్ని గుర్తించటం, భాషా ప్రాసెసింగ్, డేటా విశ్లేషణ వంటి సంక్లిష్ట పనులను మరింత ఖచ్చితత్వంతో నిర్వహిస్తాయి. ఎఐలో ప్రధాన రకాలు ఉన్నాయి. మెషిన్ లెర్నింగ్ డేటా నుండి నేర్చుకుని నిర్దిష్ట పనులను చేస్తుంది. దాని ఖచ్చితత్వం అనుభవంతోపాటు పెరుగుతుంది. డీప్‌లెర్నింగ్ మానవ మెదడును పోలి ఉంటుంది.

అది న్యూరల్ నెట్‌వర్క్‌ల ద్వారా సంక్లిష్ట నమూనాలను గుర్తిస్తుంది. వైద్య చిత్రాల విశ్లేషణ, ఉపగ్రహ చిత్రాల్లో కదలికలు, ప్రకంపనలను గుర్తించడం వంటి పనులకు ఉపయోగపడుతుంది. న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్‌పి) మానవ భాషను అర్థం చేసుకుని, సంభాషించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జనరేటివ్ ఎఐ టెక్ట్, చిత్రాలు, వీడియోల వంటి కొత్త కంటెంట్‌ను సృష్టిస్తుంది. (%జతీమ్ఖ్వం ఎశీత్వత్%) కళ, వినోదం, మార్కెటింగ్, సాఫ్ట్‌వేర్ మొదలైన అనేక రంగాల్లో, వాటి అభివృద్ధిలో అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ఎఐ ఏజెంట్లు స్వయంచాలకంగా (తమకు తామే స్వయంగా) నిర్ణయాలు తీసుకుంటాయి. ఏజెంటిక్ ఎఐ బహుళ ఏజెంట్ల సమన్వయంతో సంక్లిష్ట పనులను నిర్వహిస్తుంది. ఉదాహరణకు, పరిశోధన లేదా సాఫ్ట్‌వేర్ సమస్యల వంటివి పరిష్కరిస్తుంది. ఎఐ నాలుగు వర్గాలుగా విభజించబడింది: రియాక్టివ్ ఎఐ సమాచారం ఆధారంగా ఫలితాలను ఉత్పత్తి చేస్తుంది. లిమిటెడ్ మెమరీ ఎఐ గత డేటాను ఉపయోగించి ఊహలు చేస్తుంది.

థియరీ ఆఫ్ మైండ్ ఎఐ మానవ భావోద్వేగాలను అర్థం చేసుకునే సైద్ధాంతిక సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సెల్ఫ్- అవేర్ ఎఐ యంత్రాలకు మానవ స్థాయి స్పృహను ఇవ్వగల సైద్ధాంతిక దశను కలిగి ఉంటుంది. ప్రస్తుతం, ఎఐ సమస్యలను పరిష్కరించడం, పరిష్కారాలను అభివృద్ధి చేయడం, ప్రశ్నలకు సమాధానమివ్వడం, సూచనలను అందించడం వంటివి చేస్తోంది. 'డ్రాప్‌బాక్స్', 'చాట్‌జిపిటి', 'సౌండ్‌రా' వంటి సాధనాలు మన సమయాన్ని ఎంతగానో ఆదా చేస్తాయి. ఉత్పాదకతను పెంచుతాయి. స్మార్ట్ ఫోన్ అసిస్టెంట్లు, ఇ-కామర్స్ సిఫారసు వ్యవస్థలు, స్వయంచాలక వాహనాలు, మోసం గుర్తింపు, ఆరోగ్య సంరక్షణ, వాతావరణ పరిశోధనలో ఎఐ ఉపయోగించబడుతోంది. ఎఐ కొత్త విద్యుత్ అని ఆండ్రూ ఎన్జీ పేర్కొన్నారు. గూగుల్ మ్యాప్స్, టెక్ట్స్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ వంటి రోజువారీ సాధనాల్లో ఎఐ ఇప్పటికే ఉంది.


ఎఐ నైపుణ్యాల డిమాండ్ గత దశాబ్దంలో నాలుగు రెట్లు పెరిగింది. ప్రస్తుతం ఎఐ సంబంధిత ఉద్యోగులకు 11 శాతం ఎక్కువ వేతనం లభిస్తున్నాయి. సమాచారం, ఆర్థిక శాఖ, పరిపాలన రంగాలలో ప్రత్యేకంగా ఎఐని ఉపయోగిస్తున్నారు. అనేక ఇతర రంగాలలో ఎఐ వాడకం నానాటికీ అనూహ్యంగా పెరుగుతోంది. ఎఐ డేటా ఎంట్రీ వంటి పునరావృత (రొటీన్) పనులను ఆటోమేట్‌గా వేగంగా పని చేస్తుంది. భారీ డేటాను సైతం విశ్లేషించి, తార్కిక నిర్ణయాలకు సహాయపడుతుంది. చాట్ బాట్‌లు కస్టమర్ డిమాండ్ మేరకు స్ట్రీమ్‌లైన్ చేస్తాయి. జెపి మోర్గాన్ ఒమ్ని ఎఐ ప్లాట్‌ఫారమ్ ఆర్థిక అంతర్ దృష్టులను అందించి, ఖర్చులను తగ్గిస్తుంది. 2028 నాటికి 90 శాతం యజమానులు ఎఐని అమలు చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

ఎఐ ఆటోమేషన్ 25 శాతం ఉద్యోగాలను భర్తీ చేయవచ్చు. కానీ సైబర్ సెక్యూరిటీ, డేటా విశ్లేషణ వంటి కొత్త రంగాల్లో అవకాశాలను మరింత ఎక్కువగా సృష్టించే అవకాశం ఉంది. ఆర్థికం, ఇ- కామర్స్, ఆరోగ్య సంరక్షణ, విద్య, బీమా, న్యాయ సేవలు ఇలా అనేక రంగాల్లో ఎఐ వాడకం విస్తరించుకుంటూపోతుంది. గ్రంథాలయలలో ఎఐ వాడకం ఇంకా ప్రారంభ దశలో ఉన్నప్పటికీ, జ్ఞాన ప్రాప్యతను విస్తరిస్తుంది. చాట్‌బాట్‌లు కస్టమర్ ను గుర్తించటం, నిర్ధారణ చేసుకోవటం, డేటా పర్యవేక్షణ, ఖర్చు ఆదాలో సహాయపడుతునతున్నాయి. కానీ ప్రస్తుతం అసమర్థమైన స్పందనల కారణంగా మానవ లైబ్రరీయన్‌లను పూర్తిగా రీప్లేస్ చేయలేవు. మనిషికి బహు విధాలుగా ఉపయోగపడే సాధనంగా చెప్పచ్చు.

ఎఐ సర్క్యులేషన్, కాటలాగింగ్ వంటి పనులను ఆటోమేట్‌గా చేస్తుంది, 'టెక్ట్ టు -స్పీచ్' ద్వారా సౌలభ్యతను మెరుగుపరుస్తుంది, డేటా విశ్లేషణ, విషయ సేకరణ, విషయ నిర్వహణ, మెటా డేటా ఖచ్చితత్వాన్ని పెంచుతుంది. లైబ్రరీయన్‌లు ఎఐని గురించిన అవగాహను పెంచుకోవాలి. దానికి సంబంధించిన జ్ఞానాన్ని లోతుగా పొందాలి. అందుకు వర్క్‌షాప్‌లు, శిక్షణా తరగతులు ఎక్కువగా నిర్వహించాలి. ఎఐ పై ప్రపంచ వ్యాప్తంగా అనేక విధాలుగా పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిలో అప్ డేట్ వర్షన్ల గురించి లైబ్రేరియన్స్ ఎప్పటికపుడు తెలుసుకుంటూ ఉండాలి. ఎఐని బాధ్యతాయుతగా ఉపయోగించాలి.

గమనించాల్సిన విషయాలు: ఎఐ ఎల్లప్పుడూ ఖచ్చితమైనది కాదు. ఎఐ పై మానవ తనిఖీ, పర్యవేక్షణ అవసరం. న్యాయ శాస్త్రంలో, పరిశోధనా రంగాలలో దీనిని జాగ్రత్తగా ఉపయోగించాలి. ఎందుకంటే ఇది కొన్ని తప్పుడు సమాచారాన్ని ఉత్పత్తి చేయవచ్చు. దీనికి వేగంగా సమాచారాన్ని తీసుకుని విశేషణ చేస్తుంది. అయితే అది విషయాన్ని నేర్చుకునే సమయంలో తప్పు సమాచారం ఇస్తే దానినే యథాతథంగా నేర్చుకొని తప్పు సమాధానమే మనకు ఇస్తుంది. రఫ్ డ్రాఫ్ట్‌లు, రాయడంలో లోపాల తగ్గిస్తుంది. పదేపదే చేయవలసిన రొటీన్ పునరావృత పనులకు ఎఐ ఉపయోగపడుతుంది. కానీ, అది ప్రస్తుత పరిస్థితుల్లో భావోద్వేగాలను వ్యక్తీకరించలేదు. భవిష్యత్తులో చెప్పలేం.

అందుకే దీనికి మానవ స్పర్శ అవసరం. ఎఐ సాక్షరత పాఠశాల పాఠ్యాంశాల్లో భాగం కావాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది భవిష్యత్తు కెరీర్‌లకు ఉపయోగపడుతుంది. సామాజిక అభివృద్ధికి అది కీలకం కానుంది. ఎఐని గురించి ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. దీనిని సమర్థవంతంగా ఉపయోగించడానికి నిరంతర శిక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి అవసరం ఉంటుంది. లైబ్రరీలు, విద్యా సంస్థలు ఎఐని సమీకరించడం ద్వారా డిజిటల్ సామర్థ్యాన్ని,ఆవిష్కరణలను పెంపొందించగలవు. ఎఐ మన జీవితాలను, పని వాతావరణాన్ని, విద్యను వేగంగా మార్చివేస్తోంది. అలాగే దీనిని బాధ్యతాయుతంగా ఉపయోగించడం ద్వారా మనం భవిష్యత్తును మరింత సమర్థవంతంగా, సమగ్రంగా రూపొందించగలం.




# డబ్బు కోసం మైనర్ బాలుడి కిడ్నాప్




**చేదించిన హన్మకొండ పోలీసులు**
**వివరాలను వెల్లడించిన ఏసిపి నరసింహారావు**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

డబ్బు కోసం మైనర్ బాలుని కిడ్నాప్ కు పాల్పడిన నలుగురు సభ్యుల ముఠాలోని ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు నిందితులను హన్మకొండ పోలీసులు ఆదివారం అరెస్టు చేసి వీరి చెర నుండి బాలుడిని సురక్షితంగా రక్షించారు వీరిలో మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుండి పోలీసులు ఒక ఆటోను, ఒక కత్తి రెండు పెట్రోల్ బాటిళ్లు, సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. పూరి పద్మ(45)భర్త బిక్షపతి ఏనుగులగడ్డ, హన్మకొండ, ప్రస్తుతం ఇల్లంతకుంట గ్రామం మండలం, కరీంనగర్ జిల్లా, పూరి రాజు(25) అలియాస్ నరేష్ తండ్రి బిక్షపతి ఏనుగులగడ్డ, హన్మకొండ, ప్రస్తుతం చింతిరాల్య కాలనీ, అశ్వాపురం గ్రామం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జెట్టి జ్యోతి భర్త గంగరాజు రేగుబెల్లి (గ్రామం), దమ్మగూడెం(మండలం), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన వారీగా పోలీసులు గుర్తించగా మరో నిందుతుడు శ్రీకాంత్ ప్రస్తుతం పరారీలో వున్నాడు. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ నరసింహారావు వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ప్రధాన నిందితురాలైన పూరి పద్మ హనుమకొండలో స్థానికంగా నివాసం ఉంటూ బ్రాహ్మణవాడలోని క్యాటరింగ్ నిర్వహించే రమణ అనే వ్యక్తి వద్ద రోజువారి కూలిగా పనిచేసేది. కొన్ని సంవత్సరాలు పాటు నిందితురాలు రమణ వద్ద పనిచేయగా వీరి ఇరువురి మధ్య ఆర్థికపరమైన గొడవలు కారణంగా నిందితురాలు తిరిగి తన స్వగ్రామానికి తిరిగి వెళ్ళిపోయింది. రమణ నుండి నిందితురాలికి డబ్బులు రావాల్సి ఉందని, తన డబ్బులు తనకు తిరిగి రావాలంటే రమణ వద్ద ఉండే అతని దగ్గర బంధువు మైనర్ బాలుడిని కిడ్నాప్ చేయడం ద్వారా తన డబ్బులు తిరిగి వస్తాయని తన కుమారులైన రాజు,శ్రీకాంత్లతో పాటు మరో నిందితురాలు జ్యోతికి వివరించడంతో ఈ నలుగురు నిందితులు మైనర్ బాలుడిని కిడ్నాప్ చేసేందుకు పథకం వేసుకున్నారు. ఇందులో భాగంగా ఈ నెల నాలుగవ తారీఖున మైనర్ బాలుడు ద్విచక్ర వాహనంపై బయటకి వచ్చిన క్రమంలో ఈ ముఠా సభ్యులు మైనర్ బాలుడుని నయీమ్ నగర్ ప్రాంతంలో బలవంతంగా ఆటోలో ఎక్కించుకొని ములుగు మార్గం మీదుగా అశ్వాపురం కి చేరుకున్న నిందితులు కిడ్నాప్ గురైన బాలుడితో అతని తల్లికి ఫోన్ చేయించి బాలుడి వరసకు మామ అయిన రమణ నుండి 12 లక్షల రూపాయలు ఇస్తే బాలుడుని విడుదల చేస్తామని బాలుడి ద్వారా రమణ తోపాటు బాలుడు తల్లిని బెదిరించారు. బాలుడ్ని కిడ్నాప్ చేసిన ఈ ముఠా సభ్యులు బాలుడితో కలిసి అశ్వారావుపేట కొత్తగూడెం, కర్కగూడెంతో పాటు మంగపేట ప్రాంతాల్లోని పరిచయస్తుల ఇండ్లలో బాలుని రహస్యంగా ఉంచారు. ఇదే సమయంలో నిందితులు తమ వద్ద ఉన్న కర్రలతో మైనర్ బాలుడిని కొడుతూ పెట్రోల్ పోసి చంపుతామని కత్తితో బెదిరించడం జరిగింది. ఇలా చేస్తున్నా కూడా కిడ్నాప్ కి గురైన బాధితుడి కుటుంబ సభ్యుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో డబ్బులు ఇవ్వవలసిన రమణని కూడా కిడ్నాప్ చేస్తే తమ డబ్బులు తిరిగి వస్తాయని అనుకున్న నిందితులు ఈరోజు ఉదయం ములుగు రోడ్డు మీదుగా అవుటర్ రింగ్ రోడ్డు లో ఆటోలో ప్రయాణిస్తుండగా, అదే సమయంలో హన్మకొండ పోలీసులు యాదవనగర్ పెట్రోల్ పుంపు వద్ద రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చూసి భయపడిన నిందితులు ఆటోని వదిలి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు, పద్మ,జ్యోతి, రాజులను పట్టుకోగా మరో నిందితుడు శ్రీకాంత్ అక్కడి నుంచి తప్పించుకొని పారి పోయాడు. పట్టుబడిన ముగ్గురు నిందితులను పోలీసులను అదుపులో తీసుకొని విచారించగా మైనర్ బాలుడుని కిడ్నాప్ చేసినట్లుగా నిందితులు అంగీకరించారు. దీనితో హనుమకొండ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని, మైనర్ బాలుడిని రక్షించి అతని తల్లికి అప్పగించడం జరిగిందని ఏసీపి వెల్లడించారు. నిందితులని పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్, ఎస్ఐ కే. కిషోర్, ఎఎఓ సల్మాన్ పాషా, కానిస్టేబుల్ వి. అశోక్, డి. కరుణాకర్, బి. సతీష్, వినూష, కారుణ్య, హెూం గార్డ్ రవి, యుగేందర్ లను ఏసీపీ హన్మకొండ అభినందించారు.

## కాంగ్రెస్ మహిళ జయగిరి గ్రామ నూతన కమిటీ ఎన్నిక





**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండలంలోని గ్రామం జయగిరిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు జయగిరి గ్రామ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె దయాకర్ ఆధ్వర్యంలో జయగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు జోరిక పూల హాజరై అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా గ్రామ కమిటీల గురించి, బూత్ లెవెల్ కమిటీల గురించి మాట్లాడుతూ రానున్న స్థానికల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఈ కమిటీలు పనిచేయాలని మన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని కనుక మనం సైనికుల్లా పనిచేసి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం గ్రామ మహిళా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ అధ్యక్షురాలుగా ఏలిమి మమత, ఉపాధ్యక్షురాలుగా జనగాని సావిత్రి, ప్రధాన కార్యదర్శిగా రేనుకుంట్ల పద్మ, కార్యదర్శిగా తోపేల రమ్య, కోశాధి కారిగా కొంగొంటి కల్పన, సహాయ కార్యదర్శిగా రేను కుంట్ల సంపూర్ణ, కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి రమాదేవి, పిట్టల లావణ్య, రుద్రారాపు ఐలకోరమ్మ, బూతు లీడర్లుగా పల్లె కోమల, కొత్తకొండ సమత, రేనుకుంట్ల దీపిక, కార్యక్రమంలో హసన్ పర్తి మండల మహిళా ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, జయగిరి గ్రామం కిసాన్ సెల్లు అధ్యక్షులు ఆలేటీ కుమారస్వామి, గ్రామ ఉపాధ్యక్షులు కసర బోయిన సుభాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జనగామ సంతోష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు పిట్టల రాజ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రేను కుంట్ల ప్రవీణ్, కార్యదర్శి తోపేల రమేష్, పార్టీ సీనియర్ నాయకులు పోగుల రాజ దుర్గయ్య, దండబోయిన రవి, ఏమిలి పరుశురాములు, యాటకాల ఐలయ్య,ఏలిమి కుమారస్వామి, కొంగంటి రాజు, రేనుకుంట్ల అనిల్, వేణు, పంజాల సాంబరాజు గౌడ్, పంజాల పరమేశ్వర్ గౌడ్, గీకురు రమేష్, పోగుల రాజ్ కుమార్, గ్రామస్తులు మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకులపై బీజేపీ, సంఘ్ పరివార్ దాడులను ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ నిరసన

**దాడికి యత్నించిన బీజేవైఎం దుండగులను అరెస్ట్ చేయాలి**
**ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ నిరసన చేస్తున్న ఏఎస్ఎఫ్ నాయకులపై దాడి దిక్కుమాలిన చర్య**
**ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి డిమాండ్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టాచ్ వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకుల పై బీజేవైఎం దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ నాగోల్, బండ్లగూడ లోని నవ చేతన విజ్ఞాన కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణా తరగతుల సందర్భంగా పాలస్తీనాపై ఇజ్రాయెల్,అమెరికా చేస్తున్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేస్తూ నవ చేతన విజ్ఞాన కేంద్రం రోడ్డు ముందు నిరసన కార్యక్రమం చేపడితే, దుష్ట బీజేపీ దాని అనుబంధ సంఘం అయిన బీజేవైఎం దుండగులు అక్రమంగా, దుర్మార్గంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను నిరసన చేయకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకున్న సంఘ్ పరివార్ దుండగులను అరెస్ట్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్ డిమాండ్ చేశారు అదేవిధంగా..బీజేపీ దాని అనుబంధ సంఘాలు నీచ పన్నాగాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతిని కోరుకునే కమ్యూనిస్టు పార్టీ సంఘాలపై విషాన్ని వెదజల్లి ఇబ్బందులకు గురిచేయాలని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేయాలనే నీచ సంస్కృతికి ఆజ్యం పోస్తున్నదని వారు ధ్వజమెత్తారు.ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేసే హక్కును అడ్డుకోవడం బీజేపీ అజెండానా అని వారు ప్రశ్నించారు.దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకునేది లేదని,తాము కూడా ప్రతి దాడులకు పాల్పడే ధైర్యం ఉందని, కానీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు గుర్తొస్తున్నాయని, అందుకే సంయమనం పాటిస్తున్నామని వారు అన్నారు. దాడికి యత్నించిన బీజేవైఎం నేతలను గుర్తించి పోలీసులు తక్షణమే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భానుప్రసాద్, కుక్కల కుమార్, వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జు జ్యోతి, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రశేఖర్, సునీల్ రాజు, సురేష్ నాయక్, విహాన్, సృజన్, భాను, అచ్యుత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# జాటోత్ దివ్య నితీష్ కుమార్ కుమారుడి నామకరణంలో పాల్గొన్న బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్

**భూపాల్ పల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ రమా నరేష్ నాయక్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

యూనియన్ బ్యాంక్ జిఎం జాటోత్ జుమ్మిలాల్ గారి మనవడి నామకరణం గోపాల్ పూర్ కే జీ కన్విన్స్ హాల్లో ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ లావుడియా శారద రాము నాయక్ లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ లత వెంకటేష్ భారతి చంద్రశేఖర్ సుజాత గులాబ్ సింగ్ వనిత రవినాథ్ భారతి ధరమ్ సింగ్ అఖిల రాహుల్ సింగ్ లావుడియా వనిత గోవర్ధన్ కళ్యాణ్ అజ్మీర శ్రీరాం నాయక్ రాజేశ్వరి బాలాజీ జగన్ సుశీల తిరుపతి నాయక్ సర్దార్ సింగ్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు అర్పిత లక్ష్మణ్ నాయక్ మాజీ జెడ్పిటిసిలు. కే లోతు సత్యమ్మ బిక్షపతి నాయక్, గోగులోతు వీరమ్మ గోపి సింగ్ నాయక్, సిపిఎం జిల్లా కార్యదర్శి, వీరన్న నాయక్, వసంత కిషన్ నాయక్ రామ్ సింగ్ శ్రీ రామ్ నాయక్ ప్రధానోపాధ్యాయులు, సోమ్లా నాయక్, ఎల్ఐసి రిటైర్డ్ నాయక్, జిఎం గోపాల్ నాయక్, జర్నలిస్ట్ లావుడియా రాజు నాయక్, శ్రావణ్ నాయక్, రవీందర్ నాయక్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ లావుడియా గోవర్ధన్, పాడియా బౌసింగ్ నాయక్,అజ్మీర వెంకట్ మొదలైన వారు పాల్గొని సుగుణ జుమీలాల్ కుమారుడు కోడలు జాటోత్ దివ్య నితీష్ కుమార్ కుమారుడికి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# కర్ణాటక గ్రాండ్ ప్రిక్స్ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్-2025




**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక గ్రాండ్ ప్రిక్స్ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ -2025 ఘనంగా నిర్వహించారు. గత నెల 29/06/2025 ఆదివారం రోజు మమతా కన్వెన్షన్ హాల్, కడబాగెరె క్రాస్ మాగడి మెయిన్ రోడ్, బెంగళూరులో నిర్వహించారు. ఈ పోటీల్లో బెంగళూరులోని కె.ఆర్. రోడ్‌లోని పాంథర్స్ టైక్వాండో అకాడమీ (రి) తరపున విద్యార్థిని హన శ్రీ పాల్గొని అద్భుత ప్రతిభతో అథ్లెట్ హనశ్రీ ఎస్ అండర్ - 6 పూమ్సే బాలికల విభాగంలో బంగారు పతకం సాధించిందని హన శ్రీ కోచ్ సతీష్ కుమార్ ఎస్ తెలిపారు.

# కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**బీసీ కులాల అర్డినేన్స్ పై సీఎం సహా పలువురు కాంగ్రెస్ నాయకులకు పాలాభిషేకం**



**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

కమలాపూర్‌లో రాష్ట ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త అర్డిడెన్స్. బీసీ కులాలకు. 42. శాతన్ని తీసుకువచ్చిన. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి మహేష్ కుమార్ కీ మంత్రి పొన్నం ప్రభాకర కీ.ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బాల్మూర్ వెంకట్. పాలాభిషేకం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని అయిలయ్య, గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్ దేవస్థాన డైరెక్టర్ రిక్కల నారాయణ రెడ్డి యూత్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ యుత్ ఉపాధ్యక్షుడు కుమ్మరీ ప్రశాంత్ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు బొంగురు కుమార్ మత్స్య శాఖ అధ్యక్షుడు అబ్బరవేణి అనిల్ సమ్మక్క చైర్మన్ నల్లని సురేష్ మాజి సర్పంచ్ రవి, కొండ తిరుపతి, సందసాని లక్ష్మీ నారాయణ దేశిని వీరయ్య బోల్ల సాగర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామర్థ్యానికి సాటిలేని ఆచార్యులు పిఎస్ఆర్

**విద్యా ప్రమాణాలకు విలువ నిచ్చే వ్యక్తిత్వం**
**అవినీతి అక్రమాలను రూపుమాపే స్వభావం**
**మానసిక ఒత్తిళ్లను మనసులో ఉంచుకొని మేటి సమాజం కోసం పాటుపడే తత్వం**
**ఆచార్య పిఎస్ఆర్ ఆలోచనలను అందుకోవడంలో ఆచార్యులకే సాధ్యపడట్లేదు**
**వ్యక్తిగత ప్రతిభకు ఆదర్శప్రాయుడు ఆచార్య పిఎస్ఆర్**
**అవార్డు గ్రహీత ఆచార్య పిఎస్ఆర్ ను అభినందించిన వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఆచార్య శ్రీనివాసరావు పెదమళ్ళను మనస్ఫూర్తిగా అభినందించిన జై భీమ్ ఛైర్మెన్ డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

సమసమాజ నిర్మాణం కోసం దివ్యాంగుడైన ఆచార్యుడు దిక్సూచిగా నిలుస్తున్నాడు.కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగ ఆచార్యులు పెదమళ్ళ శ్రీనివాసరావు ప్రతిభావంతమైన పురస్కారాన్ని అందుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక "దివ్యాంగుల సంక్షేమానికి దిక్కేది" అంటూ తన వ్యాసరచనతో తెలుగు రాష్ట్రాలను ఒక్కసారిగా తన వైపు తిప్పుకున్న ఆచార్య పిఎస్ఆర్ వికలాంగు హక్కులనే ఊపిరిగా భావిస్తూ జీవిస్తున్నారు.కాలానుకూలంగా తన పదునైన కలంతో వ్యాసాలు రచిస్తూ ప్రభుత్వాలను సమాజాన్ని ప్రభావితం చేస్తున్నారు.నీతి ఆయన సొంతం... నిజాయితీ అయన హక్కుగా భావించుకుంటూ అవినీతిని తరిమికొట్టడం అక్రమాలను రూపుమాపడం ఆచార్య పిఎస్ఆర్ లాంటి వ్యక్తిత్వం కలిగిన వాళ్లకు మాత్రమే సాధ్యపడుతుంది.ఏం చేసిన తన దివ్యంగా సమాజానికి మాత్రం ఎప్పటికప్పుడు న్యాయం చేకూర్చబడే విధంగా ప్రభుత్వాల తరపున ప్రభుత్వ అధికార వ్యవస్థల తరపున రాజకీయ నాయకుల తరపున సమన్యాయం జరగాలనే భావన, ఉద్వేగాన్ని తన రచనల రూపంలో కొనసాగిస్తూ సమాజాన్ని ప్రభుత్వాలను ప్రభుత్వ వ్యవస్థలను మేధావులను సబ్బండ వర్గాలను ఆయత్త పరుస్తున్న తీరు అమోఘం.తన అశేష వ్యాసరనా సేవలకు గుర్తింపుగా దివి 13.07.2025 ఆదివారం హైదరాబాద్ శ్రీ పొట్టి. శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో అల్లూరి. సీతారామరాజు మెమోరియల్ ఆర్గనైజషన్, విశాఖపట్నం వారు సేవ జ్యోతి లైఫ్ అచ్చివేమెంట్ అవార్డు-2025 ను, శ్రీ శ్రీ మెమోరియల్ ట్రస్ట్, విశాఖపట్నం వారు సేవ జ్యోతి స్టేట్ అవార్డు-2025 ను కాకతీయ యూనివర్సిటీ, ప్రభుత్వ పాలనా శాస్త్రం, హెచ్ఆర్ఎం ప్రొఫెసర్ శ్రీనివాస రావు పెదమళ్ళ కు అందజేయడం జరిగింది. చిన్నతనం రెండు సంవత్సరాలు అప్పుడే పోలియో వల్ల రెండు కాళ్ళు పోయిన అత్యంత ఆత్మవిశ్వాసవంతో అంచలంచాలుగా ఎదుగుతూ కాకతీయ యూనివర్సిటీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్గా, విభాగాధిపతిగా వరంగల్ లో పని చేస్తున్నారు. శ్రీనివాసరావు కు యూనివర్సిటీలో అప్పజెప్పిన భాద్యతలు, పదవులు అత్యంత నిజాయితీ, సమయ పాలనా, అంకితభావంతో పని చేస్తూనే మరొక్క వైపు దివ్యాంగుడు కావున తన జాతి దివ్యాంగుల కొరకు నిరంతరం పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో దివ్యాంగుల సంక్షేమ పథకాల పనితీరు మీద పిహెచ్. డి. 2006 చేసినారు.అట్లానే ఐసియస్ యస్ ఆర్ న్యూ ఢిల్లీ,మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల విద్య, ఉపాధి స్థితిగతుల మీద 2018 లో పూర్తి చేసినారు. తను మొత్తం 120 వ్యాసాలు రాస్తే అందులో 60 వ్యాసాలు దివ్యాంగుల సమస్యల మీదనే రాయటం జరిగినది.తన పర్యవేక్షణలో తొమ్మిది మంది డాక్టరేట్స్ పొందినారు. ఇంకా పది మంది రీసెర్చ్ స్కాలర్స్ గా కొనసాగుతున్నారు. శ్రీనివాస రావు ఒక్క అకాడమిక్ గా కాకనే గత 30 సంవత్సరాలు నుండి దివ్యాంగుల సమస్యలు మీద నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నారు."ఏ సొసైటీ ఫర్ రైట్స్ అండ్ ఎంపవర్మెంట్ అఫ్ డిఫరెంట్లీ ఏబ్లెడ్ పర్సన్స్ "చైతన్యం చేసే సంస్థ ను నడుపుతున్నారు. అంతేకాక 1996 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమం లో దివ్యాంగులందరితో పలు ఉద్యమాలు చేయటం జరిగింది.ఒక్క దివ్యాంగుల కొరకే కాకుండా అనేక రుగ్మాతల మీద పని చేసే సంఘాలకు నాయకత్వం, మార్గదర్శకాలు చేసినారు.తాను ఇదవరకే రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిల్లో పలు అవార్డు లు తీసుకొన్నారు.

# యువత భవిష్యత్తుకు ఆచార్యుని ఆరాటం







**విద్యా ప్రమాణాలకు వెలుగులు నింపుతున్నారు**
**పాత పద్ధతిలో ప్రవేశాల ప్రక్రియకు నిరంతరంగా కృషి చేశారు**
**ఆచార్య మల్లికార్జున్ రెడ్డి జియాలజీ విభాగానికి జీవం పోస్తున్నారు**
**యువత ఉజ్వల భవిష్యత్తుకు కేయూలో ఎంఎస్సీ జియాలజీ కోర్సు**
**ఆచార్య మల్లికార్జున్ రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపిన పేద విద్యార్థి లోకం**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల పట్ల, ఉద్యోగుల పట్ల, బోధకుల పట్ల, అత్యంత విశ్వాస నియతను కనపరుస్తున్న ఆచార్యులలో జియాలజీ విభాగానికి చెందిన ఆచార్యులు మల్లికార్జున్ రెడ్డి ఒకరుగా తన శక్తి సామర్థ్యాలను ఉన్నత స్థాయిలో కనపరుస్తున్నారు.జియాలజీ విభాగంలో నూతనంగా ప్రవేశ సీట్లు పొందుకొనుటకు పాత పద్ధతిని అమలు పరచడంలో క్షేత్రస్థాయిలో ప్రయత్నాలు కొనసాగించి సఫలీకృతం చేసినందున కాకతీయ విశ్వవిద్యాలయ 'పరిధిలోని అన్ని విభాగాలలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థినీ,విద్యార్థులు నేరుగా జియాలజీ విభాగంలో ప్రవేశం పొందుకొనుటకు హక్కు కల్పించారు.ఉత్తర తెలంగాణలో విశ్వ ప్రచుర్యం పొందిన కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ జియాలజీ 1989లో 12 సీట్లతో ప్రారంభించబడి 36 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిమాండ్ అనుసారంగా ఇప్పుడు 40 సీట్లకు పెంచబడి ప్రభుత్వ ప్రైవేటు శాఖలు స్వయం ఉపాధి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ కాకతీయ యూనివర్సిటీలోనే ఆదర్శంగా నిలుస్తుంది. ఎమ్మెస్సీ జియాలజీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం యూనివర్సిటీలోనే ప్రాంగణ నియామకాలు ను నిర్వహిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ఆయా కంపెనీలు ఆశించదగిన ప్యాకేజీలతో విద్యార్థులను ఎంపిక చేసుకుంటున్నాయి. ఈ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు పరిశోధనలు ఉద్యోగాలలో కూడా దేశ విదేశాలలో ఉన్నటువంటి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. భూమి ఉద్భవించినప్పటి నుండి నేటి వరకు భూమి ఉపరితలంపై జరిగే వివిధ రకాల చర్యల వల్ల మార్పులు సంభవించబడతాయి. అటువంటి మార్పులకు కారకాలు,కారణాలతో పాటు భూమిలోపల మానవుల అవసరాలకు తోడ్పడే, ఆసక్తి కలిగించే ఎన్నో విలువైన ఖనిజాలు, రత్నాలు, శిలలు, అందులో దాగి ఉండే నీరు, సహజ ఇంధనాలు (పెట్రోల్ గ్యాస్ ) మరియు బొగ్గు మొదలగునవి ఏ విధంగా ఏర్పడినాయో తెలుసుకోవడంతో పాటు వాటి అన్వేషణ మరియు వెలికితీత (మైనింగ్) పద్ధతుల గురించి తెలుసుకోబడుతుంది. దీనితోపాటు భూమి అంతర్భాగంలో జరిగే ప్రక్రియల వల్ల ఏర్పడే ప్రకృతి వైపరీత్యాలు అయినటువంటి సునామీలు, భూకంపాలు, అగ్నిపర్వతాల అధ్యయనానికి తోడ్పడుతుంది. ప్రస్తుత తరుణంలో జియాలజీ యొక్క వినియోగాలకు సాఫ్ట్వేర్ రంగం కూడా తోడ్పాటు అందిస్తుంది.

**ఎంఎస్సీ జియాలజీలో ప్రవేశాలకి అర్హత**

ఎంఎస్సీ జియాలజీ కోర్సులో చేరడానికి డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలలో వివిధ పీజీ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే సీపీ జెట్ 2025 (దరఖాస్తు చివరి తేదీ 17/07/2025) ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు ఎంఎస్సీ జియాలజీలో ప్రవేశానికి డిగ్రీలో ఏ సైన్స్ విభాగంలోనైనా ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు అర్హులు.

**కాకతీయ విశ్వవిద్యాలయంలోని జియాలజీ విభాగ ప్రత్యేకతలు..**

జియాలజీ విభాగంలో వివిధ ఖనిజాలు మరియు శిలల సముదాయాలతో కూడిన మ్యూజియం, అత్యధిక సాంకేతికతతో కూడిన జిఐఎస్ ,రిమోట్ సెన్సింగ్ ల్యాబ్, భూగర్భ జలాన్వేషణలో ఉపయోగించే పరికరాలు, జియాలజికల్ సర్వే ఎక్విప్మెంట్, అత్యాధునిక రీసర్చ్ మైక్రోస్కోప్ ల్యాబ్, పెట్రాజికల్, జియో కెమికల్ మోడలింగ్ సాఫ్ట్వేర్స్, భూగర్భజల నాణ్యత పరీక్షల ల్యాబ్, ఈ క్లాస్ రూమ్ బోధన, లైబ్రరీ, ప్రతి సంవత్సరం జియాలజికల్ ఫీల్డ్ వర్క్, గనుల చమురుక్షేత్రాల సందర్శనలు, ఇంటర్ షిప్ ప్రోగ్రామ్స్, క్యాంపస్ ప్లేస్మెంట్స్, తో పాటు అత్యుత్తమ అర్హతలు కలిగిన ఆచార్యులతో బోధన పరిశోధన పర్యవేక్షణ.

**ఉద్యోగ అవకాశాలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు..**

జిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, నేషనల్ జియోఫిజికల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్, ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, అటామిక్ మినరల్ డివిజన్, మినరల్ ఎక్స్ప్లోరేషన్ కార్పొరేషన్, నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, కోల్ ఇండియా లిమిటెడ్, నేషనల్ లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్, భోధన మరియు పరిశోధనా సంస్థలు.

**రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు..**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ, రాష్ట్ర భూగర్భ జల శాఖ, డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ ఏజెన్సీ, తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్.

**ప్రైవేట్ సంస్థలు..**

సాఫ్ట్వేర్ రంగంలో జిఐఎస్ అనలిస్ట్, మల్టీ నేషనల్ మైనింగ్ కంపెనీలు, పర్యావరణవేత్తలు, భూగర్భ జలా అన్వేషణ కంపెనీలు, సిమెంట్ పరిశ్రమలు, జాతీయ ఖనిజ అన్వేషణ సంస్థలు.